# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - I
### పార్టు - ఎ & బి

**తరగతి : 10)** **(మార్కులు: 40)** **(సమయం: 2.45 ని॥**

**మార్కులు: 30** **పార్టు-ఎ** **(సమయం: 2.00 గం॥**

విద్యార్థులకు సూచనలు:

1) పార్టు - 'ఎ' ప్రశ్నలకు సమాధానపత్రంలో జవాబులు రాయాలి.
2) పార్టు - 'బి' ప్రశ్నలకు ప్రశ్నాపత్రములోనే జవాబులు రాసి, సమాధాన పత్రానికి జతచేయాలి.
3) మొదటి 15 నిమిషాలు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి వినియోగించాలి.
4) ప్రతి ప్రశ్నకు కోరిన విధంగా జవాబు రాయాలి. అంతర్గత ఎంపిక వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే అని గమనించాలి.

* * *

*I. అవగాహన-ప్రతిస్పందన: (12 మార్కులు)*

*1. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.* *1×4=4*

సురుచిర తారకాకుసుమశోభి నభోంగణ భూమిఁగాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతి కోటి ముందటన్
సరసముగా నటింపగ నిశాసతికెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యననొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్.

(లేదా)

శివరాజంతట మేల్ముసుంగుఁ దెరలో-స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవ సౌదామినిఁబోలు నాయవన కాంతా రత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁజూచి పల్కె' వనితా రత్నంబు లీ భవ్య హైం
దవ భూజంగమ పుణ్యదేవతలు, మాతా తప్పు సైరింపుమీ!

[Turn Over

*2.* ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని రాయండి. **1×4=4**

నీరము తప్త లోహమున నిల్చి ..............................

....................................................................

....................................................................

......................................గొల్చు వారికిన్.

*(లేదా)*

మా సర్దారుడు తొందరన్ బడి ..............................

....................................................................

....................................................................

......................................దాల్మి సారింపుమీ!

*3.* క్రింది పరిచిత గద్యభాగాన్ని చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **4×1=4**

ఈ పనిలో ఎందరో స్త్రీలను కలిశాం. వాళ్ళతో మాట్లాడటమే పెద్ద ఉత్సాహంగా ఉండేది. వాళ్ళ అనుభవాలు వింటుంటే ఉద్వేగం కలిగేది. చరిత్రను మా కళ్ళముందు పరచిన వారి జీవితాలను వినటం ఈ పనిలో మాకు అన్నిటికంటే ఆనందాన్నిచ్చిన విషయం. సరిదె మాణిక్యాంబగారు 'అప్పుడు మాకులం వారిని ఆడవద్దన్నారు. తర్వాత, అన్ని కులాల వారినీ ఆడవచ్చన్నారు. మా వృత్తి, పొలాలు, జీవనం అన్నీ తీసేసుకున్నారు. ఇప్పుడు ఇదే జీవనోపాధిగా అన్ని కులాల వాళ్ళు బతుకుతున్నారు. అన్నప్పుడు సంస్కరణోద్యమ రథచక్రాల కింద నలిగిన ఎందరో స్త్రీలు మాకళ్ళ ముందు మెదిలి కన్నీరు కార్చారు.

*ప్రశ్నలు:*

అ) ఏ విషయం రచయితలకు ఆనందాన్నిచ్చింది ?

ఆ) రచయితల కళ్ళముందు మెదిలిందెవరు ?

ఇ) హక్కులను కోల్పోయిన తమ కులస్తుల గురించి ఆవేదన చెందిందెవరు ?

ఈ) ఈ పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

[ Contd.. 3rd

**II. వ్యక్తీకరణ-సృజనాత్మకత: (18 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 4×2=8**

4. 'దాశరధీ కరుణాపయోనిధీ' అనే మకుటంతో శతకం రాసిన కవి గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

5. 'జానపదుని జాబు' పాఠ్యాంశ నేపథ్యాన్ని వివరించండి.

6. మంచి గుణములు కలవానికి కీడు చేసినా తాను ఇతరులకు మేలు చేస్తాడు. దీన్ని సమర్థిస్తూ జవాబు రాయండి.

7. "దీపాలదిన్నె" విశిష్టతను గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

**ఆ) క్రింది ప్రశ్నలకు 10 లేక 12 వాక్యాల్లో సమాధానం రాయండి. 2×5=10**

8. 'మాతృభావన'లో శివాజీ ఔదార్యాన్ని ప్రశంసిస్తూ, నేటి సమాజానికి దాన్ని అన్వయించి రాయండి.

*(లేదా)*

సమాజ సంస్కరణకు శతకవాఙ్మయ పఠనం తోడ్పడుతుందని సమర్థిస్తూ జవాబు రాయండి.

9. ఆంధ్రుల నూతన రాజధానిగా 'అమరావతి'ని ఎంచుకోవడానికి గల కారణాలను విశ్లేషించి రాయండి.

*(లేదా)*

"పల్లెటూళ్ళు ప్రశాంత జీవిత సౌఖ్యానికి పుట్టిళ్ళు" దీనిని సమర్థిస్తూ సమాధానం రాయండి.

# 31 (A)

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - I

### పార్టు - బి

**తరగతి : 10)** **(మార్కులు: 10)** **(సమయం: 30 ని॥**

| విద్యా ప్రమాణాలు | అవగాహన-ప్రతిస్పందన | వ్యక్తీకరణ-సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 నుండి 3 = 3 | 4 నుండి 9 = 6 | 20 | | |
| కేటాయించిన మార్కులు | 12 | 18 | 10 | 40 | |
| పొందిన మార్కులు | | | | | |

**విద్యార్థి పేరు:** .......................................... **సెక్షన్:** ...................... **రోల్ నం.:** ...............................

*విద్యార్థులకు సూచనలు:*

*1) ఇచ్చిన ప్రశ్నలకు తగిన జవాబులను బ్రాకెట్లలో గుర్తించండి.*

*2) పార్టు-'బి' కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, పార్టు-ఎ సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.*

* * *

*III. భాషాంశాలు: (పదజాలం-వ్యాకరణం) (10 మార్కులు)* *20×½ =10*

*క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించి, వాటికెదురుగానున్న బ్రాకెట్లలో ఆ సమాధానపు అంకెను వేయండి.*

1. 'పయోధి' నీటిని మనం త్రాగలేము. ( )

*(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)*

1) నదులు 2) ఒడలు 3) సముద్రం 4) సదలి

2. 'కౌముది' చల్లదనాన్నిస్తుంది. ( )

*(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)*

1) వెదల్లు 2) వెన్నెల 3) మంచు 4) రంధ్రం

3. సుగుణ ఓ ఉత్తమ 'కాంత' ( )

*(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి)*

1) అంగన, పడతి 2) ధనం, అర్థం

3) అమృతం, సుధా 4) చదువు, సంధ్య

[ Turn Over

4. వితంతు 'వివాహం' తప్పు కాదు. ( )

*(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి)*

1) వడుగు, ఉపనయనం 2) జన్మ, పుట్టుక

3) సదా, సతతం 4) పరిణయం, కళ్యాణం

5. దేవదానవులు 'సుధా' పయోధిని తరచారు. సుధను పొందారు. ( )

*(గీత గీసిన పదానికి నానార్థాలను గుర్తించండి)*

1) వస్త్రం, ఆకాశం 2) కన్ను, బాణం

3) పాలు, అమృతం 4) తల్లి, పార్వతి

6. వ్యవసాయం, దేశానికి ప్రాణాధారం. పరిశ్రమ చేసి పంటలు పండించాలి ( )

*(గీత గీసిన పదాలకి నానార్థాలు కలిగిఉన్న పదాన్ని గుర్తించండి)*

1) గుణం 2) కళ 3) కృషి 4) అంబ

7. పయోనిధిలో ఎక్కువ చేపలుంటాయి. ( )

*(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)*

1) నీటికి నిలయమైనది (సముద్రం) 2) అన్నీ ధరించేది (విశ్వం)

3) కదలిక లేనిది (శిల) 4) నాశనము లేనిది (అక్షరం)

8. 'అన్నాదులను దొంగిలించునది. ( )

*(గీత గీసిన పదానికి వ్యుత్పత్తిని చెప్పే పదాన్ని గుర్తించండి)*

1) కుక్క 2) కోడి 3) పిల్లి 4) మూషికము

9. వాడి తీరు నాకు 'అద్భుతం' అనిపించింది. ( )

*(గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి)*

1) అచ్చెరువు 2) ఆరాటం 3) అబ్బురం 4) అక్కరం

10. నా 'ఎద'లో కపటం లేదు. ( )

*(గీత గీసిన పదానికి ప్రకృతిని గుర్తించండి)*

1) బుద్ధి 2) ఆత్మ 3) హృదయం 4) ముఖం

11. నాకు ఈ లెక్క సోదాహరణంగా చెప్పారు. ( )

*(గీత గీసిన పదాన్ని విడదీయండి)*

1) సు+ఉదాహరణ 2) సౌ+ఉదాహరణ

3) స+ఉదాహరణ 4) సో+ఉదాహరణ

[ Contd.. 3rd

19. ఉన్నదానికంటే ఎక్కువ చేసి చెప్పటం ఏ అలంకార లక్షణం ( )

1) రూపకాలంకారం 2) స్వభావోక్త్యలంకారం

3) శ్లేషాలంకారం4) అతిశయోక్తి

20. 'లాటానుప్రాస అలంకారానికి' **ఉదాహరణను గుర్తించండి.** ( )

1) కందర్పదర్పుడు

2) హరీ!యను బల్కు నాల్కనాల్క

3) నీ అందం-వేసింది బంధం

4) వారు నోరు జారారు